ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 25.03.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగంగానే ఉంటుందని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ పునరుద్ఘాటించారు.

2. భారత్ తో వాణిజ్య చర్చలు జరిపేందుకు అమెరికా వాణిజ్య అధికారుల ప్రతినిధి బృందం ఈరోజు మన దేశాన్ని సందర్శించనుంది.

3. చత్తీస్ గడ్ లోని దంతేవాడ జిల్లాలో ఈరోజు భద్రతా దళాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్‌జట్టు, గుజరాత్ టైటాన్స్ జట్టుతో తలపడుతుంది.

**INDIA SLAMS PAK AT UN**

శాంతి పరిరక్షణ సంస్కరణలపై ఐక్యరాజ్య సమితి చర్చ సందర్భంగా – జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగంగానే ఉంటుందని మన దేశం పునరుద్ఘాటించింది. అలాగే ఈ ప్రాంతం గురించి పాకిస్తాన్ పదే పదే ప్రస్తావించడాన్ని తీవ్రంగా ఖండించింది. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత శాశ్వత ప్రతినిధి, రాయబారి పర్వతనేని హరీష్ మాట్లాడుతూ... పాకిస్తాన్ జమ్మూ కాశ్మీర్ లోని ఒక భాగాన్ని చట్ట విరుద్ధంగా ఆక్రమించడం కొనసాగిస్తూనే ఉందని పేర్కొంటూ ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని అన్నారు.

**సౌండ్ బైట్ ... పర్వతనేని హరీష్**

పాకిస్తాన్ తో తాము సాధారణ పొరుగు దేశ సంబంధాలను కోరుకుంటున్నామని, నిరంతరం చెబుతూనే ఉన్నామని, ఇందుకోసం ఉగ్రవాద రహిత, శత్రుత్వం లేని వాతావరణాన్ని సృష్టించే బాధ్యత పాకిస్తాన్ పైనే ఉందని అన్నారు. ఇటీవలి పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా పాకిస్తాన్ తో శాంతిని కలిగి వుండే వాతావరణం గురించి ప్రస్తావించారని పర్వతనేని హరీష్ గుర్తు చేశారు.

**NSD**

**REV: US VISIT TO INDIA FOR TRADE TALKS**

భారత్ తో వాణిజ్య చర్చలు జరిపేందుకు అమెరికా వాణిజ్య అధికారుల ప్రతినిధి బృందం ఈరోజు మన దేశాన్ని సందర్శించనుంది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత్ తో సహా వివిద దేశాలపై పరస్పర సుంకాలను విధించాలనే నిర్ణయం నేపధ్యంలో ఈ చర్చలు జరగనున్నాయి. ఏప్రిల్ 2 నుండి ఈ సుంకాలు విధిస్తారని భావిస్తున్న నేపధ్యంలో అమెరికా వాణిజ్య ప్రతినిధుల బృందం భారత్ సందర్శన ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇది భారత ఎగుమతిదారుల్లో ఆందోళనలు కలిగిస్తోంది. సుంకాలకు సంబంధించి సమస్యలను పరిష్కరించడానికి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి ఒక ప్రణాళికను రూపొందించడంపై భారత్, అమెరికాలు చర్చలు జరుపుతున్నందున ఈ విషయంలో ఉపసమనం లభిస్తుందని భారత్ భావిస్తోంది.

**NSD**

**NAGALAND-PM SURYA GHAR MUFT BIJLI YOJANA**

పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన అమలును పర్యవేక్షించడానికి నాగాలాండ్ ప్రభుత్వం డైరెక్టరేట్ స్థాయిలో సోలార్ మిషన్ బృందాన్ని, సచివాలయ స్థాయిలో సోలార్ మిషన్ సెల్ ను ఏర్పాటు చేయనుంది. నాగాలాండ్ నివాస గృహాల్లో రూఫ్ టాప్ సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. నిన్న కోహిమాలో జరిగిన నాగాలాండ్ సోలార్ మిషన్ తొలి

సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద దేశీయ రూఫ్ టాప్ సోలార్ - పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2024 ఫిబ్రవరి 13న ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు ద్వారా 2027 మార్చి నాటికి కోటి గృహాలకు ఉచితంగా విద్యుత్ ను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**NSD**

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**REV: CHHATTISGARH-MAOISTS**

చత్తీస్ గడ్ లోని దంతేవాడ జిల్లాలో ఈరోజు భద్రతా దళాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. బీజాపూర్ – దంతెవాడ జిల్లాలోని సరిహద్దు ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో భద్రతా దళాల సంయుక్త బృందం నక్సల్ వ్యతిరేక చర్యను ప్రారంభించిన సందర్భంగా ఈ ఉదయం భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. అనంతరం సంఘటన స్థలం నుంచి ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను, పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. ప్రస్తుతం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

**NSD**

**KURIAN-MINORITIES CONFERENCE**

రాష్ట్ర మైనారిటీల కమిషన్ సమావేశాన్ని ఈరోజు న్యూఢిల్లీలో మైనారిటి వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జార్జ్ కురియన్ ప్రారంభించారు. మైనారిటీల విద్య సాధికారతపై ఈ సమావేశం దృష్టి సారిస్తోంది. మైనారిటీ వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించడం, వారి సంక్షేమానికి

రూపొందించవలసిన వ్యూహాలపై విధాన నిర్ణేతలు, నిపుణులు ఈ సమావేశానికి హాజరై చర్చిస్తారు.

**NSD**

**MAN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం ఈనెల 30వ తేదిన ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 120వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని అదే రోజు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

**NEW FINANCE SECRETARY**

1987 బ్యాచ్ కర్ణాటక క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారి అజయ్ సేథ్ నూతన కేంద్ర ఆర్థిక కార్యదర్శిగా నియమితులయ్యారు. సేథ్ ప్రస్తుతం మంత్రిత్వ శాఖలోని ఆర్థిక డిపార్ట్ మెంట్ ఖలో కార్యదర్శిగా పని చేస్తున్నారు. కేంద్ర సిబ్బంది, వ్యవహారాల శాఖ ఆయన నియామకాన్ని ఒక అధికారిక ప్రకటన ద్వారా తెలియజేసింది. ఆర్థిక మంత్రిత్వ శాఖలో అత్యంత సీనియారిటి ఉన్న కార్యదర్శి ఆర్థిక కార్యదర్శి అవుతారు. అంతకుముందు ఈనెల ప్రారంభంలో ఆయనకు ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయనకి పబ్లిక్ ఫైనాన్స్, సోషల్ సెక్టార్ పరిపాలనలో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది.

**NSD**

## IPL CRICKET

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ క్రికెట్ స్టేడియంలో జరిగే

మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్‌జట్టు, గుజరాత్ టైటాన్స్ జట్టుతో తలపడుతుంది. కాగా, నిన్న రాత్రి విశాఖపట్నంలోని వై.ఎస్. రాజశేఖర రెడ్డి క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు, లక్నో సూపర్ జెయింట్స్ ను ఒక వికెట్ తేడాతో ఓడించింది. లక్నో జట్టు నిర్దేశించిన 210 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఢిల్లీ క్యాపిటల్స్ 19.3 ఓవర్లలో 9 వికెట్లకు 211 పరుగులు సాధించింది. ఢిల్లీ జట్టులో అశుతోష్ 31 బంతుల్లో 66 పరుగులు చేసి జట్టు విజయానికి దోహదపడ్డారు. అశుతోష్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ముందుగా, ఢిల్లీ క్యాపిటల్స్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన లక్నో జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లకు 209 పరుగులు చేసింది. ఈ జట్టు తరఫున మిచెల్ మార్ష్ 72 పరుగులు చేయగా , నికోలస్ పూరన్ 75 పరుగులు చేశారు. ఢిల్లీ తరఫున మిచెల్ స్టార్క్ 3 వికెట్లు పడగొట్టారు.

**NSD**

**FOOT BALL:**

మేఘాలయా లోని షిల్లాంగ్ లో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే AFC ఆసియా కప్ 2025 క్వాలిఫైయర్స్ కీలక మూడవ రౌండ్ మ్యాచ్ లో భారత జట్టు బంగ్లాదేశ్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభం అవుతుంది. గత బుధవారం జరిగిన అంతర్జాతీయ స్నేహపూర్వక మ్యాచ్ లో బ్లూ టైగర్స్ జట్టు మాల్దీవుల పై 3-0 తేడాతో విజయం సాధించింది.

**NSD**

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీలయ వార్తలు వింటారు.

**RAJADURAI:NIR DP-II 25.03.2025**

**INDIA SLAMS PAK AT UN**

India has reiterated that Jammu and Kashmir will always be an integral part of the country and strongly condemned Pakistan for its

"repeated references" to the region during a United Nations debate on peacekeeping reforms.

Speaking at the UN Security Council, India's Permanent Representative to the UN, Ambassador Parvathaneni Harish, called Pakistan's remarks "unwarranted" and reaffirmed that Jammu and Kashmir "was, is, and will always be an integral part of India." He also stated that Pakistan continues to illegally occupy a part of Jammu and Kashmir and must vacate it. He emphasized that such repeated references neither validate Pakistan's illegal claims nor justify its state-sponsored cross-border terrorism.

//Soundbite India's Permanent Representative to the UN, Ambassador Parvathaneni Harish: https://x.com/indiaunnewyork/status/1904287446226936239?s=46&t=5mdVvs9b5Y2iyECGH6dAUw//( from 4.38- 5.13)

India's Permanent Representative also condemned Pakistan for attempting to "divert attention" from core discussions on peacekeeping.

India has consistently maintained that it seeks normal neighborly relations with Pakistan but insists that the onus is on Islamabad to create an environment free of terror and hostility for meaningful engagement. In a recent podcast, Prime Minister Narendra Modi also stated that every attempt to foster peace with Pakistan has been met with hostility and betrayal.

**<><><>PTI/IANS/ 1120**

**RAJA DURAI DP II 25-03-2025**

**REV: US VISIT TO INDIA FOR TRADE TALKS**

A delegation of officials from the United States will visit India today for trade talks with Indian officials. The visit comes against the backdrop of U.S. President Donald Trump's plan to impose reciprocal tariffs on various countries, including India. This visit by U.S. trade officials gains significance as these tariffs are expected from April 2, raising concerns among Indian exporters. As India and the U.S. engage in discussions to resolve tariff-related issues and finalize a framework for a bilateral trade pact, India has a clear expectation that the Trump administration may exempt it from the proposed reciprocal tariffs. **In another development that could**

**significantly impact India's energy sector, U.S. President Donald Trump has threatened a 25% tariff on countries importing oil and gas from Venezuela. This move is seen as a fresh challenge to India's oil import diversification strategy amid rising geopolitical uncertainties.**

**<><><> MANAL/ REUTERS/IANS/0950**
**RAJADURAI:NIR DP-I 25.03.2025**
**NAGALAND-PM SURYA GHAR MUFT BIJLI YOJANA**

The Nagaland government will set up a Solar Mission Team at the Directorate level and a Solar Mission Cell at the Secretariat level to oversee the implementation of the PM Surya Ghar Muft Bijli Yojana.

The initiative aims to facilitate the installation of rooftop solar panels in residential households across Nagaland. This decision was taken during the first meeting of the Nagaland Solar Mission, held in Kohima on March 24.

The PM Surya Ghar Muft Bijli Yojana, the world's largest domestic rooftop solar initiative, was launched by Prime Minister Narendra Modi on February 13, 2024. This scheme aims to provide free electricity to one crore households by March 2027 through the installation of rooftop solar systems.

Under the scheme, eligible households will receive substantial subsidies for installing rooftop solar systems. To further support the national green energy transition, the Nagaland State Government will provide additional subsidies, further reducing the cost burden on residents. As a result, the total subsidy for rooftop solar installation will reach up to 96 percent for systems up to 2 kW and 85 percent for systems up to 3 kW, making solar energy more accessible and affordable for the people of Nagaland.
**<><>ASONUO/ KOHIMA/MAIL/0930 HRS**
**RAJADURAI: NIR DP-I 25.03.2025**

**REV: CHHATTISGARH-MAOISTS**

Three Maoists were killed in an encounter with security forces in Chhattisgarh's Dantewada district today. According to reports, a joint team

of security forces launched an anti-Naxal operation in the forested area along the border of Bijapur and Dantewada districts. During the operation, an exchange of fire took place between security forces and Maoists this morning. Security forces have recovered the bodies of the Maoists, along with a large cache of weapons and ammunition from the encounter site. A search operation is still underway in the area.

**<><> Vikalp Shukla, Chhattisgarh,Mail, 1048 Hrs**

**RAJADURAI DP-I 25-03-2025**

**KURIAN-MINORITIES CONFERENCE**

Minister of State for Minority Affairs George Kurian today inaugurated a conference of State Minorities Commissions in New Delhi. The National Commission for Minorities is organizing the conference, focusing on education, inclusion, and empowerment of minorities. Policymakers, experts, and stakeholders are attending the conference to deliberate on strategies for ensuring equitable opportunities and welfare for minority communities. The event aims to serve as a significant platform for dialogue, policy recommendations, and collaborative efforts toward an inclusive and empowered future for India's minority communities.

**<><><>PRIYA/1111HRS**

**VISHNU MP-I 25.03.2025**

**MORN. PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi has invited inputs from citizens for Mann Ki Baat programme on Akashvani that will take place on 30th of this month. It will be the 120th episode of the monthly radio programme. In a social media post, Mr. Modi expressed his happiness on getting wide range of inputs for this month's Mann Ki Baat. He said, these inputs highlight the power of collective efforts for social good.

People can submit their ideas and suggestions for the programme through the toll-free number 1800-11-7800. They can also share their input online via the Narendra Modi App or the MyGov Open Forum. Suggestions for the upcoming episode will be accepted until the 28th of this month.

The programme will be broadcast on the entire network of Akashvani and Doordarshan, the AIR News website, and the NewsOnAir mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, PMO, and the Information and Broadcasting Ministry. Akashvani will

broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**<><><> DIPENDRA/0358 HRS**

**SKS NP-I 24.03.2025**

**NEW FINANCE SECRETARY**

Ajay Seth, a 1987 batch IAS officer of the Karnataka cadre, was designated as the new Finance Secretary today. Seth is currently the Secretary of the Department of Economic Affairs in the Finance Ministry. An official order issued by the Personnel Ministry said, the Appointments Committee of the Cabinet has approved designating Seth as the Finance Secretary. As per the convention, the senior-most secretary in the Union Finance Ministry is designated as the Finance Secretary. Earlier this month, Seth was given the additional charge of Revenue Secretary. A B.Tech graduate in Mechanical Engineering from IIT Roorkee and holding an MBA from Ateneo de Manila University, he took over as Secretary, Department of Economic Affairs, in April 2021. He has over three decades of expertise in public finance and social sector administration.

>**IANS/2240 HRS**

**VISHNU MP-I 25.03.2025**

**IPL CRICKET**

In the Indian Premier League (IPL) cricket, Delhi Capitals defeated Lucknow Super Giants (LSG) by one wicket in a last over thriller at the Y.S. Rajasekhara Reddy Cricket Stadium in Visakhapatnam last night. Chasing a target of 210 set by LSG, Delhi Capitals successfully reached 211 for 9 in 19.3 overs. At one stage, Delhi were struggling at 65 for 5, but impact player Ashutosh Sharma, along with debutant Vipraj Nigam, turned the game in Delhi's favor. Ashutosh played a blistering unbeaten knock of 66 runs off 31 balls, while Vipraj Nigam provided a quickfire cameo, scoring 39 runs from just 15 balls. Ashutosh further sealed the victory with a six and was named Player of the Match.

Earlier, Delhi Capitals won the toss and chose to field. LSG, put in to bat, posted a total of 209 for 8 in their 20 overs. For LSG, Mitchell Marsh scored 72 runs, and Nicholas Pooran contributed with 75 runs. For Delhi, Mitchell Starc was the standout bowler, taking 3 wickets.

Gujarat Titans will lock horns with Punjab Kings at Narendra Modi Stadium in Ahmedabad this evening. The match will begin at 7:30 PM Indian Time.

**<><><> NET/CB/0444 HRS**

In Football, the Indian national team will take on Bangladesh in the crucial third-round match of the AFC Asian Cup 2027 Qualifiers at the Jawaharlal Nehru Stadium in Shillong, Meghalaya, this evening. The match will begin at 7 PM. The Blue Tigers are coming off a commanding 3-NIL victory over the Maldives in an international friendly last Wednesday. The victory also marked India's first win under head coach Manolo Márquez.